## హెచ్‌పి గ్యాస్ వినియోగదారులకు అవగాహన సదస్సు

**అమరాపురం జనవరి 15 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని కాచికుంట గ్రామంలోని ఆర్డిటి కాలనీ యందు అనంతపురం హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సేల్స్ ఏరియా వారి ఆదేశాల మేరకు అమరాపురం శ్రీ సాయి దుర్గ హెచ్.పీ గ్యాస్ నిర్వాహకులు జిబి శివకుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా హెచ్ పి గ్యాస్ వినియోగదారులకు అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలకు సిలిండర్ల వాడకం మరియు భద్రత గురించి సూచనలు సలహాలను గ్యాస్ కార్యాలయ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమం నందు హెచ్.పీ గ్యాస్ మేనేజర్ కరుణాకర్ ,శ్రీధర్ సిబ్బంది రవికుమార్, నాగరాజు, పృథ్వి మరియు స్థానిక నాయకులు హుదుగూరు శంకర్, రాజప్ప ,మల్లేష్, ఆనిమేటర్ శివశంకర్ ,కెంకెరనరసింహమూర్తి సా తదితరులు పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్యాస్ వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్ రిపేరి కార్యక్రమం తో పాటు స్టవ్ వాడకం పట్ల అవగాహన కల్పించారు. ఎల్పిజి వాడకంపై మరియు భద్రతపై సూచనలు సలహాలను అందించారు. అదేవిధంగా మహిళలకు హెచ్.పీ గ్యాస్ నిర్వహకుల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. గ్యాస్ వినియోగం పట్ల అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఇంట్లో వాడుతున్న స్టవ్ ల వాడకం మరియు ఉచితంగా స్టవ్ ల రిపేరీ ప్రత్యేక సదస్సు కు మహిళల నుండి మంచి స్పందన వచ్చింది.

## పాతకక్షలతో ఇరువర్గాల మధ్య ఘర్షణ ఏడుగురికి గాయాలు

**బత్తలపల్లి, జనవరి 15 ప్రభాతవార్త**

గతంలో జరిగిన పాతకక్షలను మనసులో పెట్టుకొని ఇరువర్గాల మధ్య మంగళవారం రాత్రి జరిగిన ఘర్షణలో ఏడుగురు గాయపడ్డారని బత్తలపల్లి పోలీసులు తెలిపారు. మండలంలోని అనంతసాగరం గ్రామానికి చెందిన చెరుకూరి ఈశ్వరమ్మ, చెరుకూరి ఈశ్వరయ్య వర్గాల మధ్య గతంలో బంగారు గొలుసు విషయమై ఈశ్వరయ్య మేనల్లుడు ప్రవీణ్ పైన కేసు నమోదు చేశారు. మా మేనల్లుడుపైన కేసు నమోదు చేయిస్తారా అంటూ ఒకరిపై ఒకరు ఘర్షకు దిగారు. ఘర్షణలో దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో ఈశ్వరమ్మ, హేమంత్, రామాంజనేయులు, ఈశ్వరయ్య, ప్రవీణ్, గవ్వల, శివయ్య, గవ్వల ఈశ్వరమ్మలు గాయపడ్డారు. ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్ లో ఒకరిపై ఒకరు పిర్యాదు చేశారన్నారు. ఈశ్వరయ్య పిర్యాదుతో చియ్యేడు గ్రామానికి చెందిన హేమంత్, నాగార్జున, రామాంజనేయులు, అనంతసాగరం గ్రామానికి చెందిన శివయ్య. ఆదెప్పలతో పాటు మరో ఆరుగురిపైన, ఈశ్వరమ్మ పిర్యాదుతో గవ్వల ప్రవీణ్, శివయ్య, ఈశ్వరయ్యలతో పాటు మరో ఐదుగురిపైన కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

## కందిలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి, జనవరి 15 ప్రభాతవార్త**



కందిలో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

మండలంలోని గరిశలపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన కంది పంటలో పంటకోత ప్రయోగాలను అధికారులు నిర్వహించారు. బుధవారం గ్రామంలోని సర్వే నెంబర్ 541 రైతు విమలమ్మ. దంపెట్లలోని సర్వే నెంబర్ 192ఈ రైతు సుంకులమ్మ కంది పొలంలో 10 10 విస్తీర్ణంలో పంటకోత ప్రయోగాలను ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మినరసింహశర్మ ఆధ్వర్యంలో ఎంపీఈఓ రవి నిర్వహించారు. ప్రయోగాలను బీమా కంపెనీ కోఆర్డినేటర్లు మంజునాథ్, హుసేన్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు క్రిష్ణయ్య, వెంకటనారాయణ, పెద్దన్న, శ్రీనివాసులు, నారాయణస్వామితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పడి పూజకు బయలుదేరిన అయ్యప్ప మాలదారులు



ఇరుముడి ధరించి శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప భక్తులు

**తాడిమర్రి జనవరి 15 (ప్రభాతవార్త)**

గత 41 రోజులుగా అయ్యప్ప మాల ధరించి నియమ నిష్టలు పాటించి అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి సేవలో తరించిన మాలదారులు బుధవారం ఇరుముడి ధరించి పడిపూజకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయం పరిసరాలు అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. గురుస్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో మాలదారులకు ఇరుముడి కట్టి సన్నిధానానికి బయలుదేరి వెళ్లారు.

## కోడి పందేల స్థావనంపై పోలీసుల దాడి

**- 9 మంది అరెస్టు, 3 కోళ్లు, రూ.14,750 నగదు స్వాధీనం**

**ఉరవకొండ, జనవరి 15 ప్రభాతవార్త**



కోడి పందేల స్థావరంపై దాడిచేసి స్వాధీనం చేసుకున్న కోళ్లను చూపుతున్న ఎస్ఐ నాగస్వామి సిబ్బంది

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం గూళపాళ్యం గ్రామంలో నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరంపై మంగళవారం వజ్రకరూరు పోలీసులు దాడి చేశారు. రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్ పర్యవేక్షణలో వజ్రకరూరు ఎస్ఐ నాగస్వామి సిబ్బందితో కలిసి దాడిచేసి కోడి పందెం రాయుళ్ల 9 మందిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి 3 పందెం కోళ్లను, 14,750 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగస్వామి మాట్లాడుతూ కోడి పందేల నిర్వహణపై కేసు నమోదు చేయడం జరిగిందని పందెం రాయుళ్లను కోర్టుకు హాజరుపర్చినట్లు వివరించారు.

## 17న శుక్రవారం చింత ఫలసాయం వేలం

**అగళి, జనవరి 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మధూడి పంచాయితీకి సంబంధించి చింత తోపు ఫలసాయాన్ని శుక్రవారం 17వ తేది ఉదయం 10 గంటలకు సచివాలయం వద్ద వేలం వేయనున్నట్లు పంచాయితీ కార్యదర్శి ఫణిరాజు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు 2వేలు డిపాజిట్‌ను చెల్లించాలన్నారు. వేలం పాట పూర్తి అయిన తర్వాత డబ్బులు చెల్లించాలని కార్యదర్శి తెలిపారు.

## ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన చంద్రశేఖర్

**మడకశిర జనవరి 15 ప్రభాతవార్త;**





మాజీ ఎమ్మెల్సీ గుండుమలను సన్మానిస్తున్న చంద్రశేఖర్,ఎమ్మెల్యే ఎంఎస్.రాజును సన్మానిస్తున్న చంద్రశేఖర్

స్థానిక బాలాజీనగర్‌లో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ మంగళవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి శాలువా కప్పి పూలమాలలు వేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజుకు సింగనమల మండలం అలంకరాయునిపేటలోని వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎనుముల రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లంకెప్ప, విష్ణువర్ధన్‌లు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్

**-తల్లి చంద్రమ్మ స్వగ్రామం రాకెట్లకు విచ్చేసిన న్యాయమూర్తి**

**-ప్రజల మధ్యలో కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు**

**ఉరవకొండ, జనవరి 15 ప్రభాతవార్త**



రాకెట్ల గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో కేక్ కట్ చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్ మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో జరిగిన సంక్రాంతి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. తన తల్లి చంద్రమ్మ స్వగ్రామమైన రాకెట్లకు సోమవారం రాత్రి విచ్చేసిన న్యాయమూర్తి మంగళవారం గ్రామంలో ముత్తలూరు ప్రసాద్, కొండప్పలు ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



న్యాయమూర్తి చల్లా గుణరంజన్‌కు సన్మానిస్తున్న గ్రామస్థులు

న్యాయమూర్తిను గ్రామ సర్పంచ్ డి.శివమ్మ, పెన్నహోబిళం ఆలయ కమిటీ మాజీ ఛైర్మెన్ ఎం.అశోక్‌కుమార్, స్థానికులు డి.నాగరాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో అలాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉరవకొండ రూరల్, యుపీఎస్ సీఐలు సయ్యద్ చిన్నగౌస్, బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధన నాయుడు గంటి బందోబస్తు నిర్వహించారు.

## ఆ ముగ్గురు మల్లాపల్లి నేతల దాతృత్వం.. మంత్రి బర్త్‌డే నాడు దుప్పట్లు పంపిణీ

**- 200 మంది వృద్ధులకు ఉలన్ రగ్గులు పంపిణీ చేసిన పెయ్యాల వెంకటరెడ్డి, మహమ్మద్, దశరథరామయ్య**

**గోరంట్ల, జనవరి 15 ప్రభాతవార్త**



టిడిపి కార్యాలయం వద్ద దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తమ అభిమాన నేత రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెయ్యాల శివారెడ్డి, మహమ్మద్, దశరథ రామయ్యలు పలుచోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా దాతలు వెంకటరెడ్డి, దశరథరామయ్య, మహమ్మద్‌లు సొంత ఖర్చుతో సమకూర్చిన 200 ఉలన్ రగ్గులను గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మంత్రి సవితమ్మ జన్మదిన వేడుకలను నిర్వహిస్తూ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయం ముందు, మల్లాపల్లి గ్రామంలో మండల టిడిపి కన్వీనర్ సోమశేఖర్ చేతుల మీదుగా మండల సీనియర్ నాయకులు బాలకృష్ణచౌదరి, ఉత్తమరెడ్డి, మాజీ సర్పంచు నరేష్, సుబ్బారెడ్డి, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, గాజుల వేణుగోపాల్, జయరాం, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, తదితరుల చేతుల మీదుగా పేద వృద్ధులకు దుప్పట్లు అందచేసి దాతలు ఆమ మానవత్వాన్ని తమ అభిమానాన్ని నేతపై వున్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రాము, టైలర్ లక్ష్మీనరసింహ, కసిరెడ్డిపల్లి శంకర, తదితరులు పాల్గొన్నారు.



మల్లాపల్లిలో పంపిణీ చేస్తున్న దృశ్యం

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో.. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌కు సన్మానం.

**గోరంట్ల జనవరి 15 ప్రభాతవార్త**



ఛైర్మన్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు.

పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డెవలప్మెంట్ ఛైర్మన్ డుండి రాజేష్ విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆయనతోపాటు అనంతపురం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు, నంజప్ప తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాం గుప్తా ఆధ్వర్యంలో స్థానిక సంఘ నాయకులు ఎం.వి మంజునాత్, నందగోపాల్, హరీష్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ విభాగం మాజీ వైస్ ఛైర్మన్ సుకుమార్ గుప్తా తదితరులు ఆయనను ఘనంగా పూలమాలు శాలువాలతో ఆలయ ప్రాంగణంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మణికంత, కట్ట తిరుపాల్,శబరిష్ అన్నా మణికంత, మురళి, రఘు, కొండాపురం రాధాకృష్ణ, గ్యాస్ రాము, ప్రసాద్ వాసవి, ప్రింటింగ్ ప్రెస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్బంగా ఉరవకొండలో క్రికెట్ పోటీలు

**-టోర్నీ విజేతలకు కప్పులతోపాటు నగదు ప్రోత్సాహకాలు అందజేత**

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**



క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ దృశ్యం

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉరవకొండ పట్టణంలోని కరిబసవస్వామి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలు ఆద్యంతం ఉత్సాహంగా ఉత్కంఠభరితంగా కొనసాగాయి. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో టీడీపీ 133వ బూత్ కన్వీనర్ మీనుగ పెద్దన్న ఆధ్వర్యంలో టోర్నమెంట్ జరిగింది. సంక్రాంతి పండుగరోజు మంగళవారం ప్రారంభమైన పోటీలు కనుమ బుధవారం రోజు ముగిసాయి. టోర్నమెంట్‌లో విన్నర్స్‌గా నిలిచిన ప్రభ (వెంకీ) టీఎంకు 11,111 రూపాయలు నగదు, కప్పు, రన్నర్స్‌గా నిలిచిన నరసింహ టీంకు 5,555 రూపాయలు నగదు, కప్పు, మ్యాన్ ఆఫ్ ది సీరిస్, మ్యాచ్ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మీనుగ పెద్దన్న మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తెలియజేయండంలో భాగంగా గడిచిన 5 సంవత్సరాల నుండి సంక్రాంతి పండుగరోజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు కట్టుబడి ఖలంధర్, మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్‌గౌడ్, ఎం.రామాంజినేయులు, మీనుగ రవి, టీడీపీ నాయకులు జియో అనీల్‌కుమార్, ఖాజా, పంచాయతీ మేస్త్రీలు లేపాక్షి, రామాంజినేయులు పాల్గొన్నారు.



విన్నర్స్ కప్‌ను అందిస్తున్న దృశ్యం

## పరిహారం విడుదలపై లత్తవరంలో హంద్రీనీవా రైతుల సంబరాలు

**-గ్రామంలోని 26 మంది రైతులకు రూ.3.08 కోట్ల పరిహారం విడుదల -ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న రైతులు

**ఉరవకొండ, జనవరి 15 ప్రభాతవార్త**

హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణానికి జీవనాధారమైన భూములిచ్చి దాదాపు 7 సంవత్సరాల కాలంగా రైతులు పడ్డ ఎదురుచూపులు ఫలించి పరిహారం విడుదల కావడంతో ఉరవకొండ మండల పరిధిలోని లత్తవరం గ్రామానికి చెందిన హంద్రీనీవా భూ నిర్వాసిత రైతులు తెలుగుదేశంపార్టీ నాయకులతోకలిసి మంగళవారం గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలోని ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పరిహారం గురించి ఆలోచించకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రైతుల కష్టాలను గుర్తించి ప్రత్యేక చొరవ తీసుకొని భూములిచ్చిన 26 మంది రైతులకు 3.08 కోట్ల రూపాయలు పరిహారం విడుదల చేయించి నేరుగా రైతుల బ్యాంకుల ఖాతాలో జమ చేయించి సం క్రాంతి పండుగవేళ రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపారని మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, మాజీ ఎంపీటీసీ వన్నూరుస్వామి, టీడీపీ నాయకులు, రైతులు కె.మల్లికార్జున, పాలడుగు గోపాల్, పెద్ద ఓబన్న, చిన్న ఓబన్న, చిదానంద, హనుమంతరెడ్డి, గిరి, కోసిగయ్య, గోపాల్, కిష్టప్ప పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

**గుత్తి, జనవరి 15 ప్రభాతవార్త**



దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఆర్‌బి శశిధర్ 10 వేల రూపాయల విలువైన క్రీడా దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. తన తండ్రి ఆర్‌బి కమలాకర్ జ్ఞాపకార్థం అతను ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కోచ్ ప్రసాద్, శీనా, లోక రవి, మహేష్, ఆనంద్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో చోరీలు

**గుత్తి, జనవరి 15 ప్రభాతవార్త**




ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా వున్న రెండు దుకాణాల్లో చోరీలు జరిగాయి. అన్నపూర్ణ హోటల్ పక్కన సతీష్ అనే వ్యక్తికి చెందిన బంకులో గుర్తుతెలియని అగంతకులు చొరబడి వెయ్యి రూపాయల నగదుతో పాటు 3 వేల రూపాయల విలువైన వస్తువులను చోరీ చేశారు. అదేవిధంగా రామాంజనేయులు అనే వ్యక్తికి చెందిన హోటల్‌లో 3 వేల రూపాయల నగదును అగంతకులు అపహరించారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గోరంట్ల జర్నలిస్టులకు నిమ్మల శ్రీధర్ సంక్రాంతి కానుకలు

**- మంత్రి సవితమ్మ జన్మదినం సందర్భంగా నిత్యావసర సరుకులు అందజేత**

**గోరంట్ల, జనవరి 15 ప్రభాతవార్త**



సరుకులు పంపిణీ చేస్తున్న నిమ్మల శ్రీధర్

మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, మంత్రి సవితమ్మ జన్మదినం కానుకగా గోరంట్ల మండల పాత్రికేయ బృందానికి మండల టిడిపి సీనియర్ నాయకులు, గోల్డ్‌షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ సంక్రాంతి కానుకల పేరుతో నిత్యాసరసరుకులు అందచేసి తమ అధినేత మంత్రి సవితమ్మపై వున్న అభిమానాన్ని, గోరంట్ల పాత్రికేయులపై వున్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తన నిత్యశ్రీ జ్యువెలర్స్ షాపు వద్ద సంక్రాంతి పర్వదినం రోజు పాత్రికేయ బృందానికి నిత్యావసరసరుకులు పంపిణీ చేశారు.

## రోడ్లపై ధాన్యంపు కంకులు ఇబ్బందుల్లో వాహన చోదకులు

**- కంకులు కార్ల టైర్లకు చుట్టుకుని, ద్విచక్ర వాహనాల టైర్లకుచుట్టుకుని కాలిన సందర్భాలు**

**- రోడ్లపై కంకులు వేయకుండా చర్యలు తీసుకోవాలి మండల ప్రజలు**

**అగళి, జనవరి 15 ప్రభాతవార్త**

అగళి మండలంలో రైతులు, తాము పండించిన పంటను పొలాల్లో నూర్పిడి చేయకుండా, ప్రత్యేక ప్రాంతాల్లో నూర్పిడ చేయకుండా రోడ్లపై ధాన్యపు క ంకులు వేసి నూర్పిడి చేస్తున్నారు. ఉల్లి, అలసంద, రాగి, మొక్కజొన్న, జొన్న, లాంటి కోసిన పంటలను తీసుకొచ్చి రోడ్లపై వేసుకుని నూర్పిడి చేస్తున్నారు. కార్లలో ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే వాహన చోదకులు ఇలా చేయడం మూలంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు రోడ్లపై నూర్పిడ ఇచేస్తున్న సందర్భంలో వారి దృష్టి అంతా పంట నూర్పిడిపై ఉంటుంది కానీ రోడ్లపై వాహనాలు వస్తున్న విషయాలను గమనించరు. అలా కూడా ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. మరో పక్క నూర్పిడి కోసం రోడ్లపై వేసిన ఉల్లి, రాగి, వరి లాంటి పంట కంకులు కార్ల టైర్లకు చుట్టుకుని, ద్విచక్ర వాహనాలకు సైతం చుట్టుకని ముందుకు పోని సందర్భాలు కార్లు కాలిన సందర్భాలు ఉన్నాయి. కావున వీటిని దృష్టిలో ఉంచుకుని రోడ్లపై నూర్పిడిని తప్పించాల్సిన అవసరం పోలీసు అధికారులపై ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు. ఈ దిశగా పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

**కర్ణాటక ప్రాంతంలో రైతులకు ప్రత్యేక నూర్పిడి ప్రదేశాలు :**

**ఉపాధిహామీ పథకంలో.. నూర్పడి ప్రదేశాన్ని ఏర్పాటు చేయండి :**

ఆంధ్ర రాష్ట్రంలో రైతులు పండించిన పంటను నూర్పిడి చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు లేకపోవడంతో రైతులు రోడ్లపై నూర్పిడ ఇచేసుకుంటూ ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. అదే కర్ణాటక రాష్ట్రంలో అయితే ప్రతి పంచాయితీ కేంద్రంలోనూ, గ్రామంలోనూ ప్రత్యేక స్థలాన్ని కేటాయించి సిమెంట్ కాంక్రీట్ వేసి నూర్పిడి ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. రైతులు పండించిన పంటను ఆ రైతులు నూర్పిడి ప్రదేశానికి తీసుకెళ్లి నూర్పిడి చేసుకుంటున్నారు. ఇది ఎవరికీ ఇబ్బంది కరం కాదు. అటు రైతులు ఇటు వాహన చోదకులు క్షేమంగా ఉంటారు. ఆ దిశగా ఆలోచించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకుని రైతులకు నూర్పిడి ప్రదేశాలు ఏర్పాటు చేయాలని రైతన్నలు కోరుతున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని రైతులకు కల్పిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

## జోరుగా కోడిపందాలు పట్టించుకోని పోలీసులు

**కాసులు కురిపించుకున్న కొందరు అధికార పార్టీ నాయకులు.**

**కనగానపల్లి జనవరి 15 ప్రభాతవార్త**



కోడిపందాలు ఆడుతున్న దృశ్యం

మండల కేంద్రంలో మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం కోడి పందాలు జోరుగా నిర్వహించారు. స్థానికంగా ఓ చింత తోపులో జెసిబి తో చదును చేసి అలాగే కోడిపందాలు నిర్వహించే స్థలంలో భారీ కేడ్లు ఏర్పాటు చేసి కొందరు అధికార పార్టీ నాయకులు లక్షల రూపాయలు కోడిపందాల రాయుళ్లతో డబ్బులు వసూలు చేసుకొని నిర్వహించారని అక్కడికి వచ్చిన జనం చర్చించుకున్నారు. ఇక్కడికి వందలాది కోడి పుంజులు కత్తులకు బలైచనిపోవడం జరిగింది. ఇక్కడికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిమంది ప్రజలు ఈ కోడిపందేలు చూసేందుకు బైకులు, కార్లు అక్కడ చేరుకోవడం విశేషం. ఆ ప్రదేశంలో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరిగాయి. ఈ కోడి పందాలు పోలీస్ స్టేషన్ కు కూత వేట దూరంలో జరగడం పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి సంక్రాంతి పండుగ కోసం కోడిపుంజులు కోడిపందేలకు బలికాకుండా ఈ పందాలను అరికట్టాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని మండలంలోని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు.



భారీగా ద్విచక్రవాహనాలు, కార్లు ఉన్న దృశ్యం

## ఉరి వేసుకుని ఆత్మహత్య...

**కొత్తచెరువు జనవరి 15 ప్రభాతవార్త. :** మండల కేంద్రం కమ్మపాలెంలో నివాసముంటున్న బోయ శివకుమార్ (31) తన ఇంట్లో ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. కొత్తచెరువు అర్బన్ సిఐ ఇందిర తెలిపిన వివరాల మేరకు కొత్తచెరువు మండల కేంద్రం కమ్మపాలెం పోతలప్పగుడి సమీపంలో నివాసముంటున్న బోయ లేట్ నాగభూషణ కుమారుడు బేల్దారి బోయ శివకుమార్ బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకునేవారు భార్య పుష్ప గార్మెంట్స్ లో పనిచేస్తుందని తెలిపారు ఈ క్రమంలో బుధవారం ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో కడుపునొప్పి తాళలేక చీరతో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని భార్య పుష్ప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని సీఐ ఇందిర తెలిపారు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రూ.35.60 లక్షలకు టెంకాయల వేలం

**గుత్తి, జనవరి 15 ప్రభాతవార్త :** గుత్తి శివారు ప్రాంతంలో వెలసిన బాటసుంకులమ్మ దేవస్థానంలో టెంకాయలు విక్రయించుకునేందుకు బహిరంగవేలం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన పుల్లయ్య అనే వ్యక్తి 35.60 లక్షలకు వేలం దక్కించుకున్నారు. గత ఏడాది 28 లక్షల రూపాయలకు వేలం పోగా ప్రస్తుతం అదనంగా ఆలయానికి 7.60 లక్షల మేర ఆదాయం సమకూరింది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్ బందోబస్తు నిర్వహించారు.

# అలరించిన 'అమ్మ తొలిదైవం' శాస్త్రీయ, సినీ నృత్య ప్రదర్శనలు

- ప్రత్యేక ఆకర్షణగా నిలచిన చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు
- ముఖ్య అతిధులుగా హాజరైన రూరల్, యుపీఎస్ సీఐలు, ఎస్ఐ




శాస్త్రీయ నృత్యం చేస్తున్న అమ్మ తొలిదైవం సాంస్కృతిక, సామాజిక స్వచ్ఛంధ సంస్థ విద్యార్థులు, కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన రూరల్, యుపీఎస్ సీఐలు సయ్యద్ చిన్నగౌస్, బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడుతో అమ్మ తొలిదైవం వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్, చిన్నారి కళాశారులు

**ఉరవకొండ, జనవరి 15 ప్రభాతవార్త**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పోలీస్ క్రీడా మైదానంలో అమ్మ తొలిదైవం సాంస్కృతిక, సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను కట్టిపడేశాయి. అమ్మ తొలిదైవం సంస్థ వ్యవస్థాపకులు, పోలీస్ కమ్యూనికేషన్ ఎస్ఐ పాటిల్ రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్, యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు ముఖ్య అతిధులుగా హాజరయ్యాయి. అమ్మ తొలిదైవం సంస్థలో శిక్షణ పొందుతున్న చిన్నారులు చేసిన శాస్త్రీయ నృత్యాలతోపాటు సినీ, జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పౌర్ణమి చలన చిత్రంలోని భరత వేదమున పాటకు చేతిలో భగ భగమండే నిప్పు కుండలతో చేసిన శాస్త్రీయ నృత్యం, అమ్మ విశిష్టతను తెలియజేస్తూ పాటిల్ రాజశేఖర్ స్వయంగా రాసి, కంపోజ్ చేసిన పాటకు చేసిన నృత్యం ఆకట్టుకుంది. ముఖ్య అతిధులు సయ్యద్ చిన్నగౌస్, బి.మహానంది, పి.జనార్ధననాయుడు మాట్లాడుతూ చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు తమను మంత్రముగ్దులను చేశాయన్నారు. పాటిల్ రాజశేఖర్ అమ్మ తొలిదైవం సంస్థను స్థాపించి కనమరుగవుతున్న శాస్త్రీయ కళలను ప్రోత్సహించడానికి చిన్నారులకు అనుభజ్ఞులతో శిక్షణ ఇప్పించి వారిని మంచి కళాకారులుగా తీర్చిదిద్దుతుండటం అభినందనీయమన్నారు. సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే సాంస్కృతిక కార్యక్రమాలకు పోలీస్‌శాఖ తరపున తమ సంపూర్ణ సహకారం ఉంటుందని నృత్యాలు చేసిన చిన్నారులను అభినందించారు. కాగా అమ్మ తొలిదైవం సంస్థ తరపున ముఖ్య అతిధులను షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వందలాది మంది పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు



కార్యక్రమాన్ని వీక్షిస్తున్న వందలాది మంది

# మంత్రి సవితమ్మ బర్త్‌డేకు గోరంట్ల నుండి భారీగా తరలిన పార్టీ శ్రేణులు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**గోరంట్ల, జనవరి 15 ప్రభాతవార్త**

రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వేడుకలకు గోరంట్ల మండలం నుండి వందలాది వాహనాల్లో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. మండల కన్వీనర్ సోమశేఖర్,



వాహనాల్లో తరలివెళుతున్న దృశ్యం

బాలకృష్ణచౌదరి, మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, సుబ్బారెడ్డి, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, మల్లాపల్లి వెంకటరెడ్డి, మహమ్మద్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, గుమ్మయ్యగారిపల్లి హరి, శీనాపల్లి రవి, తదితరుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద నుండి బయలుదేరి పెనుకొండకు వెళ్లారు. పెనుకొండకు బయలుదేరడానికి ముందు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మంత్రి సవితమ్మ జన్మదిన పురస్కరించుకుని మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథరెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేసి సంబరాలను నిర్వహించారు.

**నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో 20 వాహనాల్లో పయనం :** మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోల్డ్‌షాపు యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో 20 వాహనాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పెనుకొండకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో వృషభ, చాంద్‌బాష, డీలర్ శంకర, గాజులవాండ్లపల్లి వేణుగోపాల్, జిలాన్, కిషోర్‌రాయల్, బొబ్బిలి రాము, వాల్మీకి సోమశేఖర్, చంద్రారెడ్డి, చింతా భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి, కనుమ పండుగలు

- ఆలయాల్లో కొనసాగిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు



ఇంటి ముందర సంక్రాంతి ప్రాశస్త్యం తెలియజేసేలా వేసిన గంగిరెద్దు, హరిదాసు ముగ్గువద్ద మహిళ

**ఉరవకొండ, జనవరి 15 ప్రభాతవార్త**

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంగళ, బుధవారాలలో సంక్రాంతి, కనుమ పండుగలు సాంప్రదాయబద్ధంగా జరిగాయి. సంక్రాంతి పండుగ రోజు మహిళలు ఇంటి ముందర రంగు రంగుల ముగ్గులు వేసి అతికష్టంమీద పేడను సేకరించుకొని వాటితో తయారు చేసిన గొబ్బెమ్మలు ఉంచి పూజలు నిర్వహించారు. కనుమ పండుగ రోజు ఇండ్లలోని ఎద్దులు, ఆవులు తదితర వాటికి పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా పిల్లలు, పెద్దలు రంగు రంగుల గాలిపటాలు ఎగురవేశారు. కాగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మండల పరిధిలోని పెన్నహోబిళంలోని లక్ష్మినరసింహస్వామి, ఉద్భవలక్ష్మి, బూదగవిలోని సూర్యనారాయణస్వామి ఆలయాలతో పాటు మండలంలోని ఇతర దేవాలయాల్లోను ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు జరిగాయి. మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దగా వందలాది మంది భక్తులు దేవాలయాలను దర్శించుకున్నారు. కాగా పండుగ మూడు రోజులు పెన్నహోబిళ క్షేత్రం భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడింది. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి వందలాది మంది పర్యాటకులు పెన్నానదీ పరివాహక ప్రాంతాన్ని సందర్శించి వన భోజనాలుచేసి ఆనందంగా గడిపారు.

# మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను రాకెట్ల, ఆమిద్యాల వైఎస్సార్‌సీపీ నాయకులు

-సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పి షాలువాకప్పి పూలమాలలతో సన్మానం



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డికు శుభాకాంక్షలు తెలుపుతున్న రాకెట్ల గ్రామస్థులు

**ఉరవకొండ, జనవరి 15 ప్రభాతవార్త**

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డిను మండల పరిధిలోని రాకెట్ల, ఆమిద్యాల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం కలిసారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు ఇరువురికి షాలువాలుకప్పి పూల బొకేలు అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల, ఆమిద్యాల సర్పంచులు డి.శివమ్మ, శ్రీరాములు, రాకెట్ల సర్పంచులు ఎం.అశోక్‌కుమార్, పెన్నయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు దయ్యాల నాగరాజు, రామప్ప, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమికులను కలిపిందంటూ.... మహిళపై దాడిచేసి జుట్టు కత్తిరించారు



ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటలక్ష్మి

**పెనుకొండ జనవరి 15 ప్రభాతవార్త**

ప్రేమికులను కలిపి పంపించిందంటూ ఆగ్రహించిన అమ్మాయి తల్లిదండ్రులు గ్రామంలోని మహిళపై దాడి చేసి జుట్టు కత్తిరించి తీవ్రంగా అవమానపరిచిన ఘటన ఇది. మండలంలోని మనుమడుగు గ్రామంలో నివాసం ఉంటున్న వెంకటలక్ష్మి (40) పై బుధవారం అదే గ్రామానికి చెందిన రమేష్ శంకర్ సుబ్బలక్ష్మి లక్ష్మీదేవి తో పాటు మరో పదకొండు మంది దాకా దాడి చేసి చెట్టుకు కట్టేసి తీవ్రంగా గాయపరిచి జుట్టు కత్తిరించారు. బాధితురాలు పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు సిఐ రాఘవన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మునిమడుగు గ్రామానికి చెందిన అనిల్ కుమార్(21) అనే యువకునితో అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను ప్రేమించి తీసుకెళ్లి ఈనెల 12న ప్రేమ వివాహం చేసుకున్నారు అయితే అమ్మాయి మైనర్ కావడంతో అమ్మాయి తల్లిదండ్రులు ప్రేమికులను పట్టుకొని వచ్చి చైల్డ్ మ్యారేజ్ బలవంతపు మ్యారేజ్ వంటి ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు అప్పట్లో అనిల్ పై పోక్సో చట్టం క్రింద కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు ఈరోజు అరెస్టు చేశామన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో వెంకటలక్ష్మి ప్రేమికులను కలపడంలో పాత్ర వహించిందని ఆగ్రహించిన అమ్మాయి తల్లిదండ్రులు వెంకటలక్ష్మి పై దాడి చేశారన్నారు వెంకటలక్ష్మి ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదని ఆమెపై దాడి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గోవులపై అమానుష దాడి ఖండిస్తూ బీజేపీ ప్రతిఘటన



నగరంలో ప్రతిఘటన చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

**బళ్లారి, జనవరి15, ప్రభాతవార్త;**

రాష్ట్రంలో వివిధ చోట్ల గోవులపై జరుగుతున్న అమానుష దాడులు కోట్లాది హిందువుల మనోభావాలకు విఘాతం కలిగిస్తున్నాయని, గోవుల పాలిండ్లను కత్తిరించే చర్యకు దుండగులు పాల్పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం అలక్ష్యధోరణి చూపుతుందని నిరసిస్తూ జరిగిన ఘటనను ఖండిస్తూ బీజేపీ రైతు మోర్చా ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలో ప్రతిఘటన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక రాయల్ సర్కిల్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి చిత్రపటానికి పేడతో విసిరి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గోవుల సంరక్షణ చేపట్టాల్సిన ప్రభుత్వం గోవుల్ని హింసించే చర్యకు పరోక్షంగా పాల్పడుతున్నదని, గోసంతతిపై దాడులు జరిపే నిందితుల్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రతిఘటనకు నేతృత్వం వహించిన బీజేపీ రైతు మోర్చా అధ్యక్షుడు ఐనాథ్‌రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంలో హెచ్.హనుమంతప్ప, మదిరె కుమారస్వామి, వి.రామచంద్ర, శ్రీనివాస్‌పాటిల్, పుష్పలత, పద్మావతి, హెచ్.హనుమంతప్ప, హెచ్.తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# 17న కలబుర్గిలో సహమత వేదికచే సౌహార్ద యాత్ర



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న కళ్యాణ కర్ణాటక పోరాటసమితి అధ్యక్షుడు సిరిగేరి పన్నారాజ్

**బళ్లారి, జనవరి15, ప్రభాతవార్త;**

కలబుర్గిలో ఈనెల 17వ తేదీ నుంచి మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి సౌహార్ద సమావేశం జరుపుతున్నట్లు జిల్లా సహమత వేదిక, కళ్యాణ కర్ణాటక పోరాట సమితి అధ్యక్షుడు సిరిగేరి పన్నారాజ్ తెలిపారు. నగరంలో బుధవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన జిల్లాలో వివిధ కులాలు, జాతులు, మతాల మధ్య సంఘర్షణ లేకుండా అందరూ సహజీవనంతో బతికే వాతావరణం నిరంతరంగా కాపాడుకునే సందేశం జనబాహుళ్యానికి ఇచ్చే ఉద్దేశ్యంతోనే జిల్లా సహమత వేదిక ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొందరు ఉగ్ర హిందుత్వ వాదులు సంస్కృతి ఉత్సవం పేరిట ఒకే సంస్కృతిని ప్రతిబింబిస్తూ రాష్ట్రంలోని వివిధవర్గాల, సముదాయాల భావైక్యత పరంపరను నాశనం చేసేందుకు చూస్తున్నారని అటువంటి ఉత్సవాల పేరిట జరిగే హిందుత్వవాదన సరైనది కాదని, ప్రజలను తప్పుదోవ పట్టించే హిందుత్వవాదులు సమాజంలో అల్పసంఖ్యాకులు, క్రిస్టియన్లు, ఇతర సముదాయాలకు చెందిన ప్రజలను కించపరిచే దృష్టితో సంస్కృతి ఉత్సవాలు కలబుర్గిలో చేయడం తాము ఖండిస్తున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే తమ సహమత వేదిక ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి కలబుర్గిలో రాష్ట్రస్థాయి సౌహార్ద సమావేశం చేపట్టినట్లు చెప్పారు. 17న కలబుర్గి నగరంలో సౌహార్ద యాత్ర శ్రీ శరణబసవేశ్వర దేవస్థానం నుంచి ప్రారంభమై కలబుర్గిలోని ప్రసిద్ధమైన ఖాజాబందేనవాజ్ దర్గా వరకు భావైక్యతను చాటి చెప్పే నినాదాలతో ర్యాలీ ప్రదర్శన జరుగుతుంది.

మూడు రోజులపాటు సౌభ్రాతృత్వం చాటి చెప్పే వచనకారుల తత్వపదాలు, సోఫీ వచనాలు లాంటి కార్యక్రమాలు జరుపుతున్నట్లు చెప్పారు. 19న బహుభాషా భారత జాగృతి అభియాన్ జరుగుతుందని సిరిగేరి పన్నారాజ్ తెలిపారు. ఈ సందర్భంలో కన్నడ సాహిత్య పరిషత్ జిల్లాధ్యక్షుడు నిష్టి రుద్రప్ప, డీఎస్ఎస్ సీనియర్ నాయకులు ఎ.మానయ్య, సీపీఐ ఎం నాయకుడు సత్యబాబు, మానవ బంధుత్వ వేదిక జిల్లా సంచాలకుడు సంగనకల్ విజయ్‌కుమార్, కళావతి, బి.ఎం.పాటిల్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు జె.వి.మంజునాథ్, బలిజ సంఘం నాయకుడు రమేష్, బుజ్జి, పింజార్ నదాఫ్ సంఘం అధ్యక్షులు రఫిక్, వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షుడు రిజ్వాన్ ఉమర్, దళిత సముదాయం యువ నాయకులు ఓంకారప్ప, హుసేనప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల బాలికపై అత్యాచార ఘటనను ఖండిస్తూ ప్రతిఘటన



బాలికపై అత్యాచార ఘటనను ఖండిస్తూ ఏఐఎంఎస్ఎస్ కార్యకర్తలు ప్రతిఘటన చేస్తున్న దృశ్యం

**బళ్లారి, జనవరి15, ప్రభాతవార్త;**

జిల్లాలోని సండూరు తాలూకా తోరణగల్‌లో ఐదు సంవత్సరాల చిన్నారిపై జరిగిన ఘటన నేపథ్యంలో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని, మరణశిక్ష విధించాలని చిన్నారికి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేస్తూ ఏఐఎంఎస్ఎస్ నేతృత్వంలో వందలాదిమంది మహిళా కార్యకర్తలు డి.సి.కార్యాలయంలో ప్రతిఘటన చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంలో ఏఐఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కె.ఎం.ఈశ్వరి మాట్లాడుతూ ఫ్యాక్టరీలో పనికోసం వలస వచ్చిన ఝార్ఖండ్‌కు చెందిన దంపతులు తోరణగల్‌లో ఉన్నట్లు, ఇంటి పక్కన తమ కుమార్తె పిల్లలతో ఆట్లాడుతుండగా గుర్తు తెలియని దుండగుడు చాక్లెట్ ఆశతో చిన్నారిపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపారు. జరిగిన దాడితో రక్తసిక్త గాయాలతో ఏడుస్తున్న చిన్నారిని గుర్తించిన తల్లిదండ్రులు తక్షణమే ఆసుపత్రికి చేర్చగా, చిన్నారిపై అత్యాచారం జరిగిన విషయాన్ని వైద్యులు ధ్రువీకరించి తెలిపినట్లు, జరిగిన ఘటన జిల్లాలో ప్రజలను కలిచి వేసిందని, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, రెండు రోజులు గడిచినా నిందితుడిని అరెస్టు చేయలేదని ఆరోపించారు. జిల్లా యంత్రాంగం తక్షణమే నిందితుడిని అరెస్టు చేసి అతడికి కఠినశిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో జిల్లాధికారి కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రతిఘటనలో ఏఐఎంఎస్ఎస్ పదాధికారులు పద్మ, గిరిజ, సౌమ్య, విద్య, వివిధ కాలేజీలకు చెందిన విద్యార్థినీలు పాల్గొన్నారు.

# జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మన్న మర్యాదపూర్వకంగా కలిసిన ఇంతియాజ్ అహ్మద్



జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ మూర్చ జిల్లా అధ్యక్షులు వారి ఇంతియాజ్ అహ్మద్

**నల్లచెరువు, జనవరి 15 ప్రభాతవార్త**

నల్లచెరువు మండలానికి చెందిన బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్ బుధవారం కదిరి మాజీ బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి నివాసానికి జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ జి రావడంతో మైనార్టీ బిజెపి మోర్చా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్, తలుపుల గంగాధర్, జెట్టి ఆంజినేయులు కలిసి పుష్పగుచ్చాలతో లక్ష్మణ్ జిని మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

# ఆప్ కీ అవాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరణలో నాయకులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 15, ప్రభాతవార్త**

ఆప్ కీ అవాజ్ ఉర్దూ క్యాలెండర్ ను బుధవారం మండల కేంద్రంలో ఆప్ కీ అవాజ్ జిల్లా నాయకులు, శిదిశి పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి షేక్ మున్నా తో పాటు పలువురు మైనారిటీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ... సకల వర్గాలకు ఉపయోగపడే విధంగా ఉర్దూ క్యాలెండర్ ను తీర్చి దిద్దడమైనదని తెలిపారు. భవిష్యత్తు లో ముస్లిం సామజిక సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాల మద్దతుతో పోరాటాలు చేస్తామన్నారు. ప్రధానంగా వక్ఫ్ బిల్లు కు వ్యతిరేకంగా భవిషత్ పోరాటాలు రూపకల్పన చేస్తామని, అందరి సహకారాన్ని కోరుకుంటున్నామని షేక్ మున్నా పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రామచంద్ర, సలీం, షర్ఫుద్దీన్, మహమ్మద్ అలీ, మహబూబ్బాషా, గౌస్ పీర్, మహబూబ్ బాషా, టిడిపి మైనార్టీ నాయకులు చాంద్ భాషా, షబ్బీర్ పాల్గొన్నారు.

# శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**అమడగూరు, జనవరి 15 ప్రభాతవార్త**

మండలంలోని గాజులపల్లి వద్ద వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కదిరి పట్టణానికి చెందిన కీర్తిశేషులు ఆంజనేయులు, ఆదిలక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం కుమారుడు కాటికెల మధుసూదన్ కుటుంబసభ్యులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, ఆదిలక్ష్మమ్మల ఆత్మకు శాంతి చేకూరాలని ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి ఆకాంక్షించారు. వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించడం పట్ల మధుసూదన్‌కు ఆశ్రమ నిర్వాహకురాలు ధన్యవాదాలు తెలియచేశారు.

# ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఆర్థిక సహాయం



వందేమాతరం టీం ఆర్థిక సాయం అందిస్తున్న సభ్యులు

**తనకల్లు, జనవరి 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మారప్ప గారిపల్లి గ్రామంలలో చాకలి వెంకటరమణ రెండు నెలలు క్రితం ఆత్మహ చేసుకోవడంతో వాంరి కుటుంబ సభ్యులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని వారికి వందేమాతరం టీం వాంరి కుటుంబానికి రూ.25వేలు అందించారు. ఈ కార్యక్రమంలలో వందేమాతరం టీం సభ్యులు రమణ, కావాడి ప్రవీణ్‌కుమార్, బాగేపలిన్ల అశోక్, నవీన్, సుబ్బయ్య, విశ్వనాథ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

